అభివృద్ధి పనులు పూర్తి చేయండి..

అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి పడకేసిందని బోడుప్పల్ టెలిఫోన్ కాలనీ ప్రతినిధులు మేయర్ బుచ్చిరెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులు పూర్తిచేయడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో సీసీ రోడ్లు పూర్తికాక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు లేఖలో పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

– బోడుప్పల్, ఫిబ్రవరి 26

వేంకటేశ్వరస్వామికి పూజలు

కీసర, ఫిబ్రవరి 26: కీసర మండలం, భోగారంలో నిమ్మకాయలగూడెంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. భోగారం గ్రామంతో పాటు పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

ఘనంగా మల్లికార్జున స్వామివారి కల్యాణం

కీసర,ఫిబ్రవరి 26: కీసర మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రీ భ్రమరాంబిక, కేతమ్మ, మల్లికార్జునస్వామివార్ల కల్యాణం ఘనంగా జరిగింది. ఈనెల 24 నుంచి ఆలయంలో జాతర బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం యాదవ సంఘం ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కీసర మాజీ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేశ్ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వైభవంగా జాతరలు..

శామీర్‌పేట, ఫిబ్రవరి 26 : శామీర్‌పేట మండలం, అలియాబాద్‌లో చిత్తారమ్మ జాతర, లాల్‌గడి మలక్‌పేటలో మల్లికార్జునస్వామి జాతరలు సోమవారం వైభవంగా నిర్వహించారు. జడ్పీటీసీ అనితలాలయ్య, ఎంపీటీసీలు శ్రీనివాస్, అశోక్, ఇందిరారాజిరెడ్డి, గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

మేడ్చల్ రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనుల ప్రారంభంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహా రెడ్డి , తదితరులు

బొల్లారం తుర్కపల్లి రైల్వే గేటు వద్ద ఆర్‌యూబీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

రైల్వేస్టేషన్ల ఆధునీకరణ హర్షణీయం

- 'అమృత్ భారత్' పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన
- పాల్గొన్న ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి

మేడ్చల్, ఫిబ్రవరి 26: ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వేస్టేషన్లను ఆధునీకరించడం హర్షణీయమని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. అమృత భారత్ పథకం కింద మేడ్చల్ రైల్వేస్టేషన్ ఆధునీకరణ , గౌడవెల్లి ఆర్‌యూబీ పనులను సోమవారం ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. మేడ్చల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. అమృత భార త్ పనులతో అపరిశుభ్రత తొలగిపోతుందని, టాయిలెట్లు, ఇతరత్రా సౌకర్యాలు సమకూరుతాయన్నారు. అమృత్ భారత్ పథకం కింద మేడ్చల్ రైల్వే స్టేషన్‌ను ఎంపికచేసిన ప్రధానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అండర్‌పాస్‌లు పూర్తి చేయాలి

మేడ్చల్ మండల పరిధిలో ఉన్న మేడ్చల్, గుండ్లపోచంపల్లి, గౌడవెల్లిలో చేపట్టిన అండర్ పాస్ వంతెనల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని రైల్వేఅధికారులను ఎమ్మెల్యే మల్లారెడ్డి కోరారు. పనులు నత్తనడకన సాగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లు మేడ్చల్‌లో నిలిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మేడ్చల్ మీదుగా ఉత్తర భారత్ వెళ్లే అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు మేడ్చల్ రైల్వేస్టేషన్‌లో నిలపాలని కోరారు. నగర శివారులో ఉన్న మేడ్చల్ ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రజల అవసరాలకు తగ్గట్టుగా రైల్వే సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి, వైఎస్ చైర్మన్ చీర్ల రమేశ్, కాంగ్రెస్ నేత జంగయ్య యాదవ్, బీజేపీ నేత విక్రమ్ రెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గేట్ల వద్ద ఆర్‌యూబీల నిర్మాణం

మల్కాజిగిరి: ప్రజలకు రైల్వే చక్రబంధం నుంచి విముక్తి కల్పిస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ సర్కిల్‌లోని బొల్లారం తుర్కపల్లి రైల్వే గేటు వద్ద అమృత్ భారత్ స్టేషన్‌లు, ఆర్‌యూబీల పథకంలో భాగంగా ఆర్‌యూబీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మల్కాజిగిరి నియోజకవర్గంలో నుంచి వెళ్తున్న రైల్వేలైన్ లెవల్ క్రాసింగ్‌ల వద్ద రైల్వే లైన్‌లలో గూడ్స్ రైళ్లతో పాటు వివిధ ఎక్స్‌ప్రెస్ రైళ్లు వెళ్తున్నాయి...ఈ క్రమంలో వాజ్‌పేయిన గర్, వెంకటాపురం, గౌతంనగర్, వినాయక్ నగర్, కాకతీయనగర్, బొల్లారం తుర్కపల్లి మార్గాల్లో ఉన్న గేట్లను తరచూ మూస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. ఈ క్రమంలో 5, 6 బైపాస్ రోడ్లకు కనెక్టివిటీ కావాలని రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లగా.. సమస్య పరిష్కారానికి గ్రీన్ సిగ్నల్ పడిందని అన్నారు. ఇందులో భాగంగానే బొల్లారం తుర్కపల్లి రైల్వే గేటు వద్ద ఆయూబీని నిర్మించడానికి కేంద్ర రైల్వే శాఖ నుంచి అనుమతులు వచ్చాయని వివరించారు. నేరేడ్‌మెట్ (వాజ్‌పేయినగర్) లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్‌యూబీని నిర్మించడానికి పది సంవత్సరాల కిందటే రైల్వే శాఖ పరంగా అనుమతులు వచ్చాయని, అయితే సాంకేతిక కారణాలవల్ల పనులు ఆగిపోయాయని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా బొల్లారం తుర్కపల్లి రైల్వే గేటు వద్ద ఆర్‌యూబీకి అంకురార్పణ చేశామని అన్నారు. మిగిలిన రైల్వే గేట్ల వద్ద కూడా ఆర్‌యూబీలను నిర్మించడానికి రైల్వే అధికారులతో మాట్లాడి.. నిధుల మంజూరు కోసం కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. నిధులు మంజూరైన వెంటనే ఆర్‌యూబీల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు గోపాల్ నాయక్, రజినీ, వాసు, శారద, రాజు, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, మురుగేశ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, హుడా మాజీ డైరెక్టర్ వీరేశం యాదవ్, అంజయ్య, అనిల్‌కిశోర్, ఢిల్లీ పరమేశ్, శ్రీధర్‌గౌడ్, పుదారి రాజేష్‌కన్న, శోభన్‌బాబు, పరశురాం రెడ్డి, హస్మంతరావు, రాముయాదవ్, సయ్యద్ మోసిన్, చిన్నయాదవ్, పవన్, లక్ష్మణ్‌యాదవ్, సుమతి, సుధాకర్‌శర్మ, అరుణ్‌రాజ్, నిమ్మ కృష్ణారెడ్డి, వెంకటేశ్, అజయ్, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి భరత్‌నగర్ ఆర్ఓబీ బ్రిడ్జిను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, రైల్వే అధికారులు

చర్లపల్లి ఆర్ఓబీ బ్రిడ్జి ప్రారంభం

చర్లపల్లి: చర్లపలి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్న సందర్భంగా స్థానికులకు ఉద్యోగాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా సోమవారం చర్లపల్లి ఆర్ఓబీ బ్రిడ్జిని స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, రైల్వే అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చర్లపలి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నారని, అలాగే మల్లాపూర్ బ్రిడ్జి వెడల్పు పనులు చేపట్టి అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ శ్రీదేవి ప్రసంగించారు. కార్యక్రమంలో దక్షిణమధ్య రైల్వే చీఫ్ ఇంజినీర్ లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయిజెస్‌శేఖర్, బన్నాల గీత ప్రవీణ్, రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు, రైల్వేబోర్డు సభ్యులు లక్ష్మణ్‌గౌడ్, నాధం, కొమ్ము నర్సింగ్‌రావు, బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్న మంత్రి



చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామివారిని దర్శించుకుంటున్న మంత్రి దుద్దిల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్, తోట వజ్రేశ్‌యాదవ్‌లు

కీసర, ఫిబ్రవరి 26: కీసర మండలం, చీర్యాల్‌లోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామివారిని ఐటీశాఖ మంత్రి శ్రీధర్ దర్శించుకున్నారు. సోమవారం ఉదయం రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల శ్రీధర్, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు తోటకూర వజ్రేష్‌యాదవ్‌లు చీర్యాల్ శ్రీ లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణగౌడ్.. వారిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కోల కృష్ణ యాదవ్, నాయకులు రామిడి విజయ్‌కుమార్‌రెడ్డి, కందాడి సత్తిరెడ్డి, నల్ల మధుసూదన్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి ఆలయంలో పూజలు

కీసర మండలం చీర్యాల్‌లో చీర్యాల గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వేడుకలు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పూజ కార్యక్రమాల్లో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ సెక్రటరీ నవీన్‌మిట్టల్ దంపతులు,ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణగౌడ్, ఆలయ ధర్మ కర్త శ్రీహరిగౌడ్ పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత, తదితరులు

రామంతాపూర్, ఫిబ్రవరి 26 : ఎన్‌జీఆర్ఐ వద్ద ఉన్న అభయాంజనేయస్వామి దేవాలయం గర్భాలయం రాతి చే పునర్ నిర్మాణం చేపట్టేందుకు సోమవారం దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత, తదితరులు పాల్గొన్నారు. గర్భాలయం రాతి చే నిర్మించడంఅభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ కట్ట నాగయ్య, ఈఓ భాగ్యలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, ధర్మకర్తలు వేణుగోపాల్‌రెడ్డి, నాయబ్ వెంకటేశ్వర్‌రావు, సంతోష్‌కుమార్ నంద, శ్రీనివాస్,రాజేశ్వరి, బాలకృష్ణ, ట్రస్టీలు వై. లక్ష్మీనారాయణ, కె.నర్సింహులు, ఎ.వెంకట్‌రెడ్డి, అంజయ్య, అర్చకులు రవీంద్రశర్మ, సంతోష్ శర్మ, ఆలయ ఇన్‌చార్జి పి. శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు. గర్భాలయం పునర్‌నిర్మాణం అయ్యే వరకు దర్శనాలు నిలిపివేస్తున్నామనిఅధికారులు తెలిపారు

అక్రమణ నిర్మాణాల కూల్చివేత..

అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ రామలింగం స్పష్టం చేశారు. నగర పరిధిలోని ప్రభుత్వ స్థలాలతో పాటు 7,22, 23 డివిజన్‌లలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సోమవారం అధికారులు చర్యలు తీసుకున్నారు. జేసీబీ సహాయంతో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. 2019 మున్సిపల్ యాక్ట్ ప్రకారం ఎలాంటి నోటీసులు లేకుండా అక్రమ నిర్మాణాలను తొలగించడంతోపాటు క్రిమినల్ కేసుల నమోదుకు సిఫారస్ చేయనున్నట్లు కమిషనర్ రామలింగం హెచ్చరించారు.

– బోడుప్పల్, ఫిబ్రవరి 26

నాలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు: ఎమ్మెల్యే

లక్ష్మీనారాయణ కాలనీలో నాలాను ఆక్రమించిన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, ఫిబ్రవరి 26: నాలాలను ఆక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం వెంకటాపురం డివిజన్, లక్ష్మీనారాయణ కాలనీలో ఆక్రమించిన నాలాను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అల్వాల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే ఇంటి యజయానికి ఉన్న అనుమతులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, ఉదాసీనంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. సర్కిల్ పరిధిలో ఇప్పటికే ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా భవనాలు నిర్మిస్తున్నారని, టౌన్ ప్లానింగ్ అధికారులు వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ కార్తిక్, ఏఈ అరుణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రావు, అనిల్‌కిశోర్, సయ్యద్ మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

రూ.16.88కోట్ల బడ్జెట్‌కు పాలకవర్గం ఆమోదం

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 26 : ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో 2024-25వ సంవత్సరానికి రూ.16కోట్ల, 88లక్షల అంచనా బడ్జెట్‌కు పాలకవర్గం ఆమోదం తెలియజేసింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ఘట్‌కేసర్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శక పాలన, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్నామని పేర్కొన్నారు.అధికారులు అభివృద్ధి పనుల వేగవంతం కోసం మరింత శ్రద్ధ వహించి మున్సిపాలిటీ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. మున్సిపాలిటీ ప్రజలకు తాగునీరు, రోడ్లు, విద్యుత్ సరఫరా, డ్రైనేజీ కాలువలు, వంటి సమస్యలు రాకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. ముఖ్యంగా స్వచ్ఛ్ మున్సిపాలిటీ కోసం ప్రజలు, పాలక వర్గం, అధికారులు, సిబ్బంది కృషి చేయాలని చైర్‌పర్సన్ కోరారు. ఈ సమావేశంలో కమిషనర్ ఎండి సాబేర్ అలీ, కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, సంగీత, ఆంజనేయులు, హేమలత, మల్లేశ్, జాంగీర్, వసంత నరేశ్, నర్సిగ్‌రావు, రవీందర్, కోఆప్షన్ సభ్యులు అరుణ, శౌకత్ మియా, తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి మెరుగైన సేవలందించడమే లక్ష్యం

శామీర్‌పేట, ఫిబ్రవరి 26 : రైతాంగానికి మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా వ్యవసాయదారుల సేవా సహకార సంఘాలు కృషి చేస్తున్నాయని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి అన్నారు. నెదర్లాండ్ బేయర్ కంపెనీ ప్రతినిధులు, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకుల ప్రతినిధుల బృందం సోమవారం శామీర్‌పేటలోని వ్యవసాయదారుల సేవా సహకార సంఘాన్ని సందర్శించి, పోతారం గ్రామంలోని పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు కావాల్సిన సదుపాయాలు కల్పించడం కోసం బేయర్ కంపెనీ కృషి చేస్తుందన్నారు. డ్రోన్ ద్వారా ఎరువుల పిచికారిపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదే విధంగా డీసీసీబీ, డీసీఎంఎస్, సహకార సంఘాల ద్వారా అందిస్తున్న సేవలను సొసైటీ పాలకవర్గం వివరించింది. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్, మేనేజర్ నర్సింహులు, డైరెక్టర్లు భూమిరెడ్డి, భిక్షపతి, విష్ణు, నర్సింహులుగౌడ్, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ పెంటారెడ్డి, సర్పంచ్‌లు హరిమోహన్‌రెడ్డి,విష్ణువర్ధన్‌రెడ్డి, రోబో అండ్ బేయర్ మాస్టర్డ్ రోస్‌లైన్, మైకల్, పార్థ్, ఫల్గున్, ప్రియ, అభిషేక్, రాజ, హిమన్ష్, రికార్డో, డేవిడ్, బ్జోన్, సిప్పోర, హరిత, ఐవీ టీమ్ సభ్యులుడిజిటల్ లీడర్స్,రైతులుపాల్గొన్నారు.

పోతారంలో వ్యవసాయ క్షేత్రాలను సందర్శిస్తున్న నెదర్లాండ్ బేయర్ కంపెనీ ప్రతినిధులు

పెండింగ్ పనులు పూర్తి చేయాలని వినతి

కమిషనర్ రోనాల్డ్ రోస్‌కు వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్‌రావు.

రామంతాపూర్,ఫిబ్రవరి 26 : రామంతాపూర్ డివిజన్‌లోని భరత్‌నగర్, శారదానగర్, నెహ్రూనగర్, శాంతినగర్, రామంతాపూర్ భగాయత్ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, స్ట్రాంవాటర్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు కోరారు. ఈ మేరకు ఆమె.. సోమవారం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే ..చిన్న చెరువు సుందరీకరణ పనులు , పూడికతీత, ఫెన్సింగ్ పనులు పూర్తి చేయాలని కోరారు. దీనికి కమిషనర్ స్పందించి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.

కల్తీ తిను బండారాల కేంద్రంపై పోలీసులు దాడి

నిర్వాహకుడు అరెస్టు

పీర్జాదిగూడ, ఫిబ్రవరి26: కల్తీ తిను బండారాలు తయారు చేసి విక్రయిస్తున్న ఓ కేంద్రంపై ఎస్ఓటీ పోలీసులు దాడి చేసి నిర్వాహకుడిని అరెస్టు చేశారు. ఈ సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఉప్పల్ కావేరి నగర్‌కాలనీకు చెందిన ఆంటోని అరుల్ శీలన్ అలియాస్ పట్టురాజు పీర్జాదిగూడ శ్రీసాయి నగర్‌కాలనీలో లిటిల్ ఫ్లవర్ కారా, మిక్చర్ మ్యానుఫ్యాక్చర్ యూనిట్ పేరుతో ఎలాంటి అనుమతులేకుండా కారా, బోందీ, బటానీ, మసాల పల్లీలు కల్తీ మిశ్రమాలను ఉపయోగించి గడువు లేకుండా ప్యాకెట్లను తయారు తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. బోందీ తదితర పదార్థాలను సింథటిక్ ఫుడ్ కలర్స్ మిశ్రమాలను ఉపయోగించి రుచి, రంగు వచ్చేందుకు వివిధ రకాలుగా కల్తీ చేసి ప్యాకెట్లను తయారు చేసి నగరంలోని వివిధ ప్రాంతాల్లోని కిరాణా షాపుల్లో విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు సోమవారం ఆ కేంద్రంపై దాడి చేసి నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి సుమారు రూ.1 లక్ష విలువ చేసే కారా 330 కిలోలు, మ్యూ 200 కిలోలో, పచ్చిబటానీ 20 కిలోలు, పప్పు 20 కిలోలు, రాక్‌సాల్ట్ తదితర వస్తువులను స్వాధీనం చేసుకుని మేడిపల్లి పోలీసులకు అప్పగించారు.

కబ్జాలపై ప్రజావాణిలో ఫిర్యాదులు

ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న అధికారులు భూపాల్

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 26 : మేడ్చల్ జిల్లాలోని నాగారం సర్వే నంబర్ 291, 354, 379లో గల ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజావాణిలో పలువురు కౌన్సిలర్లు, నాయకులు ఫిర్యాదు చేశారు. సోమవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణికి 120 ఆర్జీలు వచ్చినట్లు అధికారులు గీత, భూపాల్‌లు తెలిపారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి సర్కిల్‌లో..

మల్కాజిగిరి: మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజు ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీ రాజు మాట్లాడుతూ.. ప్రజల నుంచి డ్రైనేజీ, మంచినీరు, టౌన్ ప్లానింగ్, టాక్స్, ఇంజినీరింగ్, యూసీడీ, పారిశుధ్యం, పార్కుల అభివృద్ధి, అల్వాల్ జేపీసీ సెంటర్‌లో ప్రతిరోజు వాటర్ క్యాంప్‌లో నీటిని సరఫరా చేయాలని, ఆర్‌కేహెచ్ఎస్ కాలనీలో ప్రభుత్వ భూమి కబ్జా అవుతుందని ఫిర్యాదులు వచ్చాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌సునీతాయాదవ్,సురేందర్‌రెడ్డి ఉన్నారు.

కాప్రా సర్కిల్ కార్యాలయంలో..

కాప్రా: కాప్రా సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన లభించడం లేదు. సుదీర్ఘ విరామం అనంతరం గత నెల 8న కాప్రాసర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి ప్రారంభం కాగా మొద టి ప్రజావాణిలో కేవలం మూడు దరఖాస్తులు అందాయి. ఎన్నికలకు సంబంధించిన సమావేశంలో డీసీ పాల్గొనేందుకు వెళ్లడం వల్ల సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాకి ఈఈ హరిలాల్, ఏఎంసీలు షాబుద్దీన్, ఆనంద్, ఎంటమాలజీ అసిస్టెంట్ హాజరయ్యారు.

కాప్రాడివిజన్ వంపుగూడ సర్వే నంబర్ 102లో ఉన్న 22 గుంటల ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కబ్జా చేశారని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు పత్తికుమార్,సీనియర్ నాయకులు నాగరాజు, సతీష్‌యాదవ్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

ఆలయ భూమిని కాపాడాలి..

కీసర: కీసరలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి చెందాల్సిన గ్రామకంఠం భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని కీసర బీఆర్ఎస్ నేత జూపల్లి అశోక్ ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

కబ్జాలపై చర్య తీసుకోవాలి

మేడ్చల్: మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామానికి చెందిన నరేందర్ రెడ్డి సోమవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 526లోని 15 ఎకరాల 12 గుంటల ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా మార్చుకొని, పట్టాదారు పాసుపుస్తకాలు పొందారని తెలిపారు. ఆ స్థలాన్ని ఆక్రమించుకున్నవారిలో కొందరు గదుల నిర్మాణం చేపట్టారని తెలిపారు.

ఈ విషయమై తగిన విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు.

ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు పూర్తిచేస్తా..

దమ్మాయిగూడ 17వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, తదితరులు.

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 26 : ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ 10వ వార్డులో రూ.20 లక్షలు, 17వ వార్డులో రూ.20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు సోమవారం చైర్‌పర్సన్ శుంకుస్థాపన చేశారు. అంతకు ముందు మున్సిపల్ కార్యాలయంలో ఫిష్, మటన్, చికెన్, వేస్టేజ్‌లక